# బీఆర్‌ఎస్‌మా న్యానిఫెస్టోతో పేదలకు వరం




బీఆర్‌ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి
- బీఆర్‌ఎస్‌లో చేరిన బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు

గద్వాల/ధరూర్, అక్టోబర్27: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేది లేదు ఆరు గ్యారెంటీలు అమలు చేసేది లేదని, బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో పేదలకు వరంగా మారనుందని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గట్టు మండలంలోని ఇందువాసికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు 100మంది కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరగా.. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే ధరూరు మండల బీజేపీ సోషల్ మీడియ కన్వీనర్ జనార్దన్‌రెడ్డి బీఆర్‌ఎస్‌లో చేరగా.. ఎమ్మెల్యే బండ్ల గుఆలబీ కండువా కపి ఆహ్వానించారు. బీంపురం, పారుచర్లకు చెందిన బిజెపి, కాంగ్రెస్ కార్యకర్తలు సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కేటీదొడ్డి మండలం చింతలకుంట సర్పంచ్ సువర్ణమ్మ బీజేపీని వీడి బీఆర్‌ఎస్‌లో చేరారు. గద్వాల మండలంలోని మర్లపల్లి, చెనుగోనిపల్లికి చెందిన బీజేపీ నాయకులు గులాబీ కండువా కప్పుకొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. అన్ని వర్గాలను దృష్టిలో ఉంచుకొని సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టోను తయారు చేశారన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ రామన్‌గౌడ్, నాయకులు నాగర్‌దొడ్డి వెంకట్రాములు, విక్రమసింహారెడ్డి, తిమ్మప్ప పాల్గొన్నారు.



పెద్దపాడు గ్రామస్తులకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

# కాంగ్రెస్ వచ్చేదీలేదు.. ఆరు గ్యారెంటీలు ఇచ్చేదీలేదు

- కాంగ్రెస్‌కు ఓటేస్తే కటిక దారిద్ర్యం.. కారు గెలిస్తే నిత్యం కరెంటే..
- అభివృద్ధి చేసింది.. అన్నీ ఇచ్చింది తెలంగాణ ప్రభుత్వం
- మండలంలో రూ.312.28కోట్లు ఖర్చు పెట్టింది
- బోయలకు అండగా నిలిచింది, నిలిచేదీ బీఆర్‌ఎస్సే..
- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి
- కేటీదొడ్డి మండలంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం

రూరు, అక్టోబర్ 27: అరవై ఏండ్ల గోసలను తీర్చి అందరినీ అభివృద్ధి చేసింది బీఆర్‌ఎస్ పార్టీనే, అన్ని ఇచ్చింది కూడా బీఆర్‌ఎస్ పార్టీనే కాబట్టి అందరూ కారు గుర్తుకే ఓటు వేసి తెలంగాణ ప్రభుత్వానికి అండగా నిలబడదామని బీఆర్‌ఎస్ గద్వాల అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా గద్వాల ఎమ్మెల్యేగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం నుంచి అత్యధికంగా నిధులు తీసుకొచ్చి విద్య, వైద్యం, విద్యుత్ రంగాల్లో ప్రగతిని చూపించిన కారుగుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. శుక్రవారం మండలంలోని పెద్దపాడులో ఎన్నికల ప్రచారం ప్రారంభించిన ఎమ్మెల్యే బండ్లకు గ్రామస్తులు పెద్దఎత్తున స్వాగతం పలికారు. బీంపురం, ఎములోనిపల్లి, రేవులపల్లి, చింతరేవుల, నర్సన్‌దొడ్డి, వామన్‌పల్లి, జీరబండ, గుడ్డెందొడ్డి, ఉప్పేరు, ఖమ్మంపాడు, గార్లపాడు, ద్యాదొడ్డి, మాల్దొడ్డిలో ప్రచారం చేశారు. వైస్ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బండ్ల పాల్గొని బీఆర్‌ఎస్ చేసిన అభివృద్ధిని వివరిస్తూ, ప్రతిపక్ష పార్టీలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల మాట్లాడుతూ.. రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకెళ్తుంటే.. ప్రతిక్షాలు, పని లేని, పసలేని ఆరోపణలతో ప్రజల ముందకొస్తూ మనల్ని మభ్యపెట్టి, మోసం చేసి ఓట్లు వేయించుకోవాలనుకుంటున్నారని, వారిని నమ్మొద్దని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు వస్తే కరెంట్ అడగండి, బీజేపీ నాయకులు వస్తే వ్యవసాయ మోటర్లకు మీటర్లు ఎవరు పెట్టారని అడగండి, వాళ్లు సమాధానం చెప్పడానికి నీళ్లు నమలడం గ్యారెంటీ అని ఎద్దేవా చేశారు. కాని బీఆర్‌ఎస్ ప్రభుత్వం లెక్క ఒక్కసారి మన కండ్లతో చూస్తే ఆశ్చర్యపోవడం మన వంతవుతుందన్నారు. ఒక మన ధరూరు మండలానికి అన్నిరకాల సంక్షేమ, అభివృద్ధి పనులకు ప్రభుత్వం చేసిన ఖర్చు అక్షరాల రూ.312కోట్ల, 28లక్షల, 42వేల, 745లు అంటే నమ్మశక్యం అవుతుందా అని పేర్కొన్నారు. అడ్డమైన మాటలు చెప్పే కాంగ్రెస్ నాయకులను అడగండి ఈ లెక్కల, ఆ దొంగల పార్టీ అరవై ఏండ్లలోనైనా ప్రజా సంక్షేమం కోసం ఇంతఖర్చు చేసిందా అని దుయ్యబట్టారు.

మన మండలానికి రైతుబంధు రూ.165కోట్ల 72లక్షల 77వేల 217లు, రైతుబీమా రూ.10కోట్ల10లక్షలు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ రూ.14కోట్ల12లక్షల 22వేల 382లు, ఆసరా పింఛన్లు రూ.89కోట్ల 50లక్షల15వేల 384లు, సీఎంఆర్‌ఎఫ్ రూ.కోటి 51లక్షల 54 వేల 860లు, కేసీఆర్ కిట్ రూ.3కోట్ల32లక్షల62వేల 500లు, న్యూట్రిషన్ కిట్ రూ.21లక్షల92వేల400లు, ఎస్‌డీఎఫ్ రూ.70కోట్లు, దళితబంధు రూ.2కోట్ల20లక్షలు, కార్పొరేషన్ లోన్స్ రూ.46లక్షల25వేల467లు, సీడీపీ రూ.కోటి13లక్షలు, సీసీ, బీటీరోడ్స్ రూ.10కోట్ల42లక్షలు, బీఆర్‌ఎస్ కార్యకర్తల బీమా రూ.8లక్షలు, మనఊరు–మనబడికి రూ.16కోట్ల7లక్షల 42వేలు ఖర్చు చేసింది. ఇన్ని అభివృద్ధి పనుల్లో మనకు అన్నిరంగాలు కలిసి వచ్చాయి. వ్యవసాయం వచ్చింది, విద్య వచ్చింది, వైద్యం వచ్చింది. ఇంత ఖర్చు లెక్కలు కాంగ్రెస్‌కు తెలుసా అడగండి.. ఒకవేళ అబద్ధమైతే నేను రాజకీయాల నుంచి తప్పుకుంటానని నొక్కి చెప్పారు. 60ఏండ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం రెండు ప్రాజెక్టులు కడితే ఆరేండ్లలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం నాలుగు ప్రాజెక్టులు నిర్మించిందన్నారు. కాళేశ్వరం ఆసియాలోనే పెద్ద ప్రాజెక్టు, పాలమూరు–రంగారెడ్డి ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్. ఇవన్నీ ఎట్ల సాధ్యమైనవో అడగండి.. ఆహర్నిశలు కృషి చేయనిదే సాధ్యమైతదా ఆలోచించాలన్నారు. విద్యలో మన నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకెళ్తుతుందని, నీట్ ర్యాంకుల్లో మన వాళ్లే టాప్, టెట్ ఫలితాల్లో మన జిల్లా టాప్, వీటన్నిటినీ గమనించిన కేసీఆర్ మన గద్వాలకు మెడికల్, నర్సింగ్ కాలేజీలు, గురుకుల డిగ్రీ కళాశాలలు, ప్రతి మండలానికి ఇంటర్ కాలేజీ, కేజీబీవీ స్కూళ్లను ఏర్పాటు చేశారని వివరించారు. కాంగ్రెస్‌కు కర్ణాటకలో అధికారమిస్తే అభివృద్ధిలో సున్నా, బీజేపీ దేశంలో అధికారమిస్తే అన్నీ అమ్మేస్తుంది కాబట్టి ప్రజలు గమనించాలన్నారు. అడ్డమైన మాటలకు మోసపోతే మన కంట్లో మనమే పొడుసుకున్నట్లు అవుతుందన్నారు. ఎంత చెప్పినా ఒక్కటే అది కేసీఆర్ ఐనా నేనైనా.. అనవసరంగా మోసపోతే ఆరవై ఏండ్ల గోసకు పోతం, అన్నీ గమనించి ఓటు వేస్తే అభివృద్ధిలో మనమందరం ఉంటాం.. అందులో నీవుంటావు, నేనుంటాను, మన భవిశ్యత్ తరాలుంటాయన్నారు.

**బోయలను మోసం చేసింది బీజేపీనే..**

రాష్ట్ర కన్జ్యూమర్ ఫోరం చైర్మన్ మాట్లాడుతూ.. వాల్మీకి బోయలను మోసం చేసింది బీజేపీ ప్రభుత్వం, గద్వాలలోనైతే డీకే కుటుంబమని అన్నారు. మన చిరకాల స్వప్నం బోయలను ఎస్టీ జాబితాలో చేర్చడం. ఆ బిల్లును కేంద్రానికి పంపితే దొంగసాకులతో కాలాయాపన చేస్తుంది కాబట్టి మనకు అండగా నిలిచిన బీఆర్‌ఎస్‌కే, కారు గుర్తుకే ఓటు వేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి అధ్యక్షుడు చెన్నయ్య, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు డీఆర్ విజయ్‌కుమార్, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు ఈశ్వరయ్య, సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు రఘువర్ధన్ రెడ్డి, సర్పంచులు విజయభాస్కర్‌రెడ్డి, రామకృష్ణ, పద్మమ్మ, ప్రభాకర్‌గౌడ్, శివారెడ్డి, రాములమ్మ, మాధవి, మహేశ్వరమ్మ, బీఆర్‌ఎస్ యూత్ మండలాధ్యక్షుడు చిట్టెం పురుషోత్తం రెడ్డి, ఉపాధ్యక్షులు భరత్, కృష్ణారెడ్డి, మోనేశ్ మారోజు, చక్రధర్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ నర్సింహులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈసారీబీఆ ర్‌ఎస్ బీఫారం మనకే..

- సీఎంకేసీ ఆర్‌పైపూ ర్తినమ్మకంఉం ది
- బీఆర్‌ఎస్‌నువీ డే ప్రసక్తేలేదు
- ఎమ్మెల్యే అబ్రహం



సీఎం కేసీఆర్ జిందాబాద్ అని నినాదాలు చేస్తున్న ఎమ్మెల్యే అబ్రహం, బీఆర్‌ఎస్ నాయకులు

ఎర్రవల్లి చౌరస్తా, అక్టోబర్ 27: ఈసారీ బీఆర్‌ఎస్ బీఫారం కచ్చితంగా తమకే వస్తుందని ఎమ్మెల్యే అబ్రహం ధీమా వ్యక్తం చేశారు. ఎర్రవల్లి మండల కేంద్రం లోని సరస్వతి ఆడిటోరీయంలో బీర్‌ఎస్ నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. సీఎం కేసీఆర్‌పై పూర్తినమ్మకం ఉన్నదని, సీఎం కేసీఆర్ తనను ఎమ్మెల్యే అభ్యర్థిగా కన్‌ఫమ్ చేశారని, ఈసారీ బీఆర్‌ఎస్ బీఫారం కచ్చితంగా మనకే వస్తుందని బీఆర్‌ఎస్ కార్యకర్తలకు తెలిపారు. ఎవరూ విపక్షాలు సృష్టిస్తున్న అబద్ధాల వలలో పడకండని కార్యకర్తలకు సూచించారు. అలంపూర్ నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో అభివృద్ధి చేశామని, విద్య, వైద్యాభివృద్ధికి తాను దవాఖానలు, పాఠశాలలు, డయాలసీస్ సెంటర్లు, తీసుకొచ్చానని, అలంపూర్ మునుపెన్నడూ లేనివిధంగా అభివృద్ధి చేశామని, అలంపూర్ నియోజకవర్గంలో ప్రజలు తమతోపాటే ఉంటారని, ప్రజాసేవలో తనకు సంతృప్తి ఉందని, త్వరలోనే బీఆర్‌ఎస్ కార్యకర్తలు సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ఎన్నికలకు ప్రజాక్షేత్రంలోకి వెళ్లి మరోసారీ భారీ మెజారిటీతో గెలిచి కానుక ఇద్దామని కార్యకర్తలకు తెలిపారు కార్యక్రమంలో జయచంద్రారెడ్డి, మహేశ్వర్ రెడ్డి, కృష్ణ, పెద్దలక్ష్మన్న, రాముడు, గుమ్మగోవర్ధన్, శివుడు, కాశపోగు రాజు, సుంకన్న, శివుడు, లోకారెడ్డి, రవి, మల్లేశ్‌రెడ్డి, యుగంధర్, శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయుకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల మీద కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదు

- బీఆర్‌ఎస్‌రా ష్ట్ర కార్యదర్శిమో నేశ్

గద్వాల అర్బన్, అక్టోబర్ 27: తెలంగాణ రాష్ట్ర రైతులు, ప్రజల మీద కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధిలేదని బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి మోనేశ్ శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రైతులకు రైతుబంధు అవసరంలేదన్న వ్యాఖ్యలపై తీవ్రంగా ఖండించారు. అరుగాలం పండించే రైతుల మీద కాంగ్రెస్ పార్టీకి ఎంత గౌరవం ఉందో వారు మాట్లాడి విధానం లోనే తెలుస్తుందని ఎద్దెవా చేశారు. సీఎం కేసీఆర్ రైతులు పడుతున్న కష్టాన్ని గుర్తించి వారికి తోడ్పడాలనే ఉద్దేశంతో 24 గంటల కరెంట్, రైతుబంధు, రైతుబీమా పథకాలు అమలుపర్చినట్లు గుర్తు చేశారు. ఇదే కాంగ్రెస్ ప్రభుత్వం పక్కనే ఉన్న కర్ణాటక రాష్ట్రంలో ఏమేరా అభివృద్ధి చేస్తుందో.. రైతులకు ఎన్ని పథకాలు ప్రవేశపెట్టిందో కండ్ల ముందు కనబడుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చేస్తే కర్ణాటక ప్రజలు రోడ్డు ఎందుకు ఎక్కుతారని సూటిగా ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు కావాల్సింది పదవి కావాలి తప్పా, ప్రజల సంక్షేమం కాదు. కేవలం వారి స్వలాభం కోసమే రాజకీయం చేస్తున్నారు తప్పా ప్రజల అభివృద్ధికి ఏమీ తోడ్పడలేదని తెలిపారు.



బైక్‌ర్యాలీతో స్వాగతం పలుకుతున్న చింతరేవులు గ్రామస్తులు